MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

గురువారం 02-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## సింగరేణిలో 'సైట్ విజిట్'తో వందల కోట్ల

# టెండర్ల మాయ!

- కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు మార్చి కాంట్రాక్టుల కట్టబెట్టింది: హరీశ్‌రావు
- క్యాతనపల్లి 'సింగరేణి పరిరక్షణ సదస్సు'లో ఆర్‌టీఐ పత్రాలతో ఆరోపణలు
- సోలార్, జైపూర్ ప్రాజెక్టుల్లోనూ భారీ అవకతవకలు జరిగాయని విమర్శ
- 'ఆరోపణలు తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అంటూ సవాల్



రామకృష్ణాపూర్ జూలై1 (క్రైమ్ మిర్రర్)

సింగరేణి కాలరీస్ సంస్థలో టెండర్ల కేటాయింపులో నిబంధనలు మార్చి వందల కోట్ల ప్రజాధనానికి గండి కొట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి  పరిరక్షణ సదస్సు'లో ఆయన పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన అధికారిక పత్రాలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ పోరాటం రాజకీయాల కోసం కాదని, సింగరేణి పరిరక్షణ కోసమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతంలో ఓపెన్‌కాస్ట్ టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా సాగేదని, దేశవ్యాప్తంగా సంస్థలు పోటీపడటం వల్ల సింగరేణికి వందల కోట్ల మేర ఆదా అయ్యేదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో కొత్త నిబంధనను అమలు చేసి పోటీని పరిమితం చేసిందని ఆరోపించారు. ఈ విధానంలో తొలి లబ్ధిదారుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావకు

మిగతా 2లో

# ప్రయివేట్ ఫీ'జులుం' మాఫియా..!!

- ప్రైవేటు పాఠశాలలపై యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపణలు
- పుస్తకాల ధరలపై విద్యాశాఖ మౌనం ఎందుకు..?
- డీఈఓ స్పందనపై అనుమానాలు వ్యక్తం చేసిన యూఎస్ఎఫ్ఐ
- పాఠ్యపుస్తకాల విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలి : అక్కల బాపు యాదవ్




6లో

## నడి రోడ్డుపై కారును వెంబడిస్తూ హల్చల్ చేసిన పోకిరీల అరెస్ట్

హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివారులోని ఘట్కేసర్ నుండి బోడుప్పల్ హైవే మీద అర్ధరాత్రి వేళ పెళ్లికి వెళ్లి కారులో వస్తున్న కుటుంబాన్ని బైక్‌లపై వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేసిన పోకిరీలను పోలీసులు అరెస్ట్ చేశారు. సదరు యువకులు రోడ్డుపై బైక్‌లను కారుకు అడ్డంగా తిప్పుతూ కేకలు వేస్తూ భయపెట్టే ప్రయత్నం చేశారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితులు భువనగిరి మండలం హన్మాపురానికి చెందిన రంగ శివ(21), అఖిల్(20)లుగా పోలీసుల గుర్తించి అరెస్ట్ చేసి బైక్ స్వాధీనం చేసుకన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సింగరేణిలో 'సైట్ విజిట్'తో వందల కోట్ల

# టెండర్ల మాయ!



చెందిన శోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థేనని, రూ.417 కోట్ల విలువైన మదనూర్ ఓసీపీ టెండర్‌ను 13 శాతం అధిక రేటుకు కేటాయించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే విధానంలో తొమ్మిది టెండర్లు కేటాయించి సింగరేణికి భారీ నష్టం కలిగించారని విమర్శించారు.

**సోలార్ టెండర్లలో రూ.280 కోట్ల భారం**

సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల టెండర్లలోనూ భారీ అవకతవకలు జరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. ఇతర ప్రభుత్వ సంస్థలు మెగావాట్‌కు రూ.3 కోట్ల పరిధిలో ప్లాంట్లు ఏర్పాటు చేస్తుండగా, సింగరేణిలో రూ.7 కోట్ల వరకు టెండర్లు ఖరారు చేశారని విమర్శించారు. తొలి విడత 67 మెగావాట్ల ప్రాజెక్టులోనే రూ.280 కోట్ల అదనపు భారం మోపారని, పనులు ప్రారంభం కాకముందే మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు చెల్లించారని ఆరోపించారు. రెండో విడతలోనూ అధిక ధరలకు టెండర్లు కేటాయించారని పేర్కొన్నారు. సైట్ విజిట్ విధానంలో లోపాలున్నాయని ప్రభుత్వం అంగీకరించిన తర్వాత కూడా మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు.

**జైపూర్ ప్రాజెక్టుపై ప్రశ్నల వర్షం**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలోనూ నిబంధనలు ఉల్లంఘించారని హరీశ్‌రావు ఆరోపించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక, క్యాబినెట్ ఆమోదం, విద్యుత్ కొనుగోలు ఒప్పందం లేకుండానే పనులు ప్రారంభించారని చెప్పారు. ఇప్పటికే రూ.1,500 కోట్ల వరకు ఖర్చు చేసినా ప్రాజెక్టు నిలిచిపోయిందని, దీనివల్ల రోజుకు సుమారు రూ.2 కోట్ల మేర ఆర్థిక భారం పడుతోందన్నారు. రాజస్థాన్ ప్రభుత్వానికి పెట్టుబడి లేకుండానే 24 శాతం వాటా కల్పించడం వెనుక కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. జైసల్మేర్‌లో సోలార్ ప్రాజెక్టుల కోసం సింగరేణి నిధులను వినియోగించడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.

**'డబ్బా ప్రచారాలే'**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణిలో 16 వేల వారసత్వ ఉద్యోగాలు పారదర్శకంగా భర్తీ చేశామని హరీశ్‌రావు తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో ఇండ్ల పట్టాలను క్రమబద్ధీకరించి హక్కులు కల్పించామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 300 ఉద్యోగాలకే భారీ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు.

**రాజీనామాకు సిద్ధం**

తాను చేసిన ప్రతి ఆరోపణకు ఆర్‌టీఐ ద్వారా సేకరించిన ఆధారాలు ఉన్నాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, ప్రభుత్వం తన ఆరోపణలు తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. సింగరేణి టెండర్లపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త బోగీలేవి?

మెట్రో రైలు ప్రాజెక్టు ప్రస్తుతం సగటున రోజుకు 4.5-5 లక్షల మందిని గమ్యస్థానాలకు చేరుస్తోంది. ఐటీ ఉద్యోగులు, సాధారణ శ్రా మికులు, విద్యార్థులు, మహిళలు మెట్రో రవాణాపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే పీక్ అవర్స్‌లో మెట్రో రైళ్లలో కాలుపెట్టే పరిస్థితి లేకపోవడంపై ప్రజా సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. రైళ్ల సామర్థ్యం ప్రయాణికుల డిమా ండ్‌కు తగినట్లుగా లేకపోవడం వల్ల మెట్రో స్టేషన్లు జనాలతో కిక్కిరిపోతున్నాయని విమర్శించారు. మెట్రో నెట్‌వర్క్‌ను కొత్త ప్రాంతాలకు విస్తరించడానికి వేల కోట్లు ఖర్చు చేయాలంటూ కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. ప్రస్తుతం ఉన్న లైన్లలో ప్రయాణికుల కనీస సౌకర్యాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం లేదని సిటిజన్స్ ఫర్ బెటర్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధి డా. దొంతి నరసింహా రెడ్డి, అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధి ఎం శ్రీనివాస్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరమ్ సభ్యులు కే. వీరయ్య, శ్రీనివాస్‌లు ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు అదనపు బోగీలను కొనుగోలు చేయడానికి ఎందుకు వెనకాడుతోందని ప్రశ్నించారు. భారీ ప్రాజెక్టు వ్యయంతో పోలిస్తే అదనపు బోగీల కొనుగోలుకు అయ్యే ఖర్చు చాలా తక్కువనీ, దీనిపై సర్కారు దృష్టి పెట్టాలన్నారు. యుద్ధప్రాతిపదికన అదనపు బోగీలను మెట్రో రైళ్లకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత రద్దీగా ఉండే కారిడార్లలో వెంటనే ఈ అదనపు కోచ్‌లను ప్రవేశపెట్టడం ద్వారానే ఐటీ కారిడార్ ఉద్యోగులకు, సాధారణ ప్రయాణికులకు ఊరట లభిస్తుందనీ, ప్రయాణం కూడా మరింత సౌకర్యంగా సురక్షితంగా సాగుతుందనీ స్పష్టం చేశాయి. ప్రభుత్వం ప్రకటనలను తగ్గిం చి, ప్రయాణికుల కష్టాలను తీర్చేందుకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశాయి.

# ఘట్‌కేసర్‌లో రైల్వే బ్రిడ్జి రగడ

ఘట్‌కేసర్, జూలై 1: ఘట్‌కేసర్ పట్టణ కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన రిలే నిరహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. దీక్షకు సిద్ధమైన జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, నాయకులు రేసు లక్ష్మారెడ్డి, సిరాజ్, నగేష్‌గుప్తా, ప్రమోద్ గుప్తా, కమలాకర్, ముల్గు రం జంగయ్యలను అదుపులోకి తీసుకుని మేడిపల్లి ఏసీపీ ముందు హాజరుపర్చా రు. బ్రిడ్జి విషయమై చర్చించేందుకు కలెక్టర్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్షను 2 రోజుల పాటు వాయిదా వేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద ఆర్ అండ్ బీ ఈఈ రమేశ్‌తో స్థానిక ప్రజలు, యువత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బ్రిడ్జి విషయమై చర్చించేందుకు సమావేశమయ్యారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ నాయకులు ముల్లి జంగ య్య యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ మధ్య తీవ్ర వాగ్వా దం చోటుచేసుకుంది. వంతెన పనుల నిధు లు, పనుల ఆలస్యంపై ఇరువురు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఒకరినొకరు తీవ్ర పదజాలంతో దూషించుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితు లు నెలకొన్నాయి. పోలీసులు, స్థానిక పెద్దలు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇదిలా ఉండ గా ఈఈ రమేశ్‌ను స్థానికులు చుట్టుముట్టి వంతెన నిర్మాణం పూర్తయ్యే గడువును ప్రకటించాలని డిమాండ్ చేశారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేస్తామని ఈఈ హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించారు. దాదాపు 18 ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ వంతెన కోసం నాలుగేళ్లుగా స్థానికులు, యువత, మహిళలు నిరంతరం ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఘట్‌కేసర్‌లో బ్రిడ్జి అంశం మరోసారి రాజకీయ వేడిని రాజేసి చర్చనీయాంశంగా మారింది.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా...

**కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతమైన రక్తదాన శిబిరం**

**పాల్గొన్న ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ రక్తదాన శిబిరానికి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదాల్లో రక్త దానం అవసరం ఉన్నవారికి సకాలంలో రక్తం అందకపోవడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో రక్తాన్ని ఇచ్చి ప్రాణదాతలు కావాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో అత్యవసరమైన శస్త్ర చికిత్సలు జరిగినప్పుడు కూడా రక్తహీనత ఉండే వారికి చాలా ఉపయోగకరమని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని వారు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 50 యూనిట్ల రక్తం సేకరించినట్లు డాక్టర్ శివరాం తెలిపారు. కల్వకుర్తి డాక్టర్స్ అసోసియేషన్ తరపున ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రంజిత్, డాక్టర్ హరీష్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దేవరాజ్, మాజీ కౌన్సిలర్ శ్రీను తో పాటు ఆసుపత్రుల సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారని డాక్టర్ శివరాం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్, రాజేష్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, వైద్యులు యశోద, విష్ణు, శివ, రోహిత్, షకీల్, రమ్య సౌజన్య, నర్సింగ్ సిబ్బంది పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్‌గా మంచాల జంగయ్య ఐదోసారి ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, జూలై 01(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా ఐదోసారి మంచాల జంగయ్య ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కొందూరు ముత్యాలు, కొందూరు యాదగిరి, బైకని ఐలయ్య, బెల్లంకొండ నరసింహ, వెన్రెడ్డి రాంరెడ్డి, కొందూరి చంద్రమ్మ, మంచాల నరసింహ, బొద్రబోయిన శ్రీను, బొద్రబోయిని ఎల్లయ్య ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మామిళ్ళ గోపాల్ రెడ్డి కొందూరు స్వామి వ్యవహరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ ప్రైవేటు సంస్థలకు పాలు పోసి మోసపోవద్దన్నారు ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టి చేర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, జూలై 01 క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత విద్యను ప్రాధాన్యతగా బోధించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యా కార్యక్రమాలు, పాఠశాల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్), ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు, ఏఐ తరగతుల నిర్వహణ, అపార్ . ఐడీల నమోదు, కొత్తగా చేరిన విద్యార్థుల యూడైస్ వివరాల నమోదు వంటి అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్య పెంపునకు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఏఐ తరగతులను క్రమబద్ధమైన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ప్రతి విద్యార్థి తన సొంత ఐడీ ద్వారా శిక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం స్టాక్ రూమ్ సందర్శించి మెస్ కమిటీ నిర్వహణ కొనసాగుతుందా లేదా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్లు మెస్ కమిటీ విద్యార్థుల సంతకాల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం, వసతుల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, గత విద్యా సంవత్సరంలో సీనియర్స్ సాధించిన 100 శాతం ఉత్తీర్ణతను స్ఫూర్తిగా తీసుకొని, ఈ ఏడాది కూడా విద్యార్థులు 100% ఉత్తీర్ణులు అయ్యేలా లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠ్యపుస్తకాల పంపిణీని పూర్తిచేయడంతో పాటు కంప్యూటర్ తరగతులను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, గ్రామ సర్పంచ్‌తో గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి .మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.**

**అత్తాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.బుధవారంవికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం అత్తాపూర్ గ్రామంలో చాకలి పద్మమ్మమాణేయ్యలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాని స్థానిక సర్పంచ్ సంతోష్ రెడ్డితో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు.నియోజకవర్గంలో రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ గృహాలకు త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు.అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదు.. అది నిరుపేద కుటుంబం జీవితాన్ని మార్చే అద్భుత కార్యక్రమ' అని పేర్కొన్నారు.ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూలెందర్,ఏఎంసీ డైరెక్టర్ ఖదీర్, వార్డు సభ్యులు, నాయకులు అమరేందర్ రెడ్డి, పరమేశ్వర్ చారి, మాణిక్యం, శ్రీరాములు, గోపాల్, రాజేందర్ గౌడ్,బందయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు. ఫైల్ నెంబర్ :01 జనవి 01 ఫోటో రైటప్ : ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఫైల్ నెంబర్ :01 జనవి 02 ఫోటో రైటప్: నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన లబ్ధిదారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

# రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి - ఎమ్మార్పీఎస్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 01(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నారాయణపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పండి రాకేష్ మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఆలస్యం చేయకుండా త్వరగా మంజూరు చేయాలని, లబ్ధిదారుల ఎంపిక కూడా ఎలాంటి రాజకీయ ప్రమేయాలకు తావు లేకుండా పారదర్శకంగా జరగాలని, అర్హులైన దళిత, పేద వర్గాలకు ఇండ్ల కేటాయింపు చేయాలని ఆయన అన్నారు. రాజకీయ ప్రమేయం వలన నిజమైన అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మండల అధికారి ఆధ్వర్యంలో జరగాలని ఆయన అన్నారు. అదేవిధంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని చివరి బిల్లుల కోసం లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది అని ఆయన అన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వలిగొండ యాదయ్య, కట్టెల లింగస్వామి, మండల నాయకులు కట్టెల ప్రకాష్, గుండెపంగ మనోహర్, కట్టెల ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా,జూలై 1,క్రైమ్ మిర్రర్ :** మహిళా సంఘాల సభ్యులకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్య అధికారి మనోహర్, రాష్ట్రస్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 1,94,493 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని తెలిపారు. వారందరికీ దశలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,మూడు నెలల వ్యవధిలో పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి మహిళకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో రక్తంలో చక్కెర పరీక్ష, సీరం బిలిరుబిన్, సీరం క్రియాటినిన్, బ్లడ్ యూరియా, ఎస్‌జీపీటీ, ఎస్‌జీఓటీ, సీరం ఆల్కలైన్ ఫాస్ఫటేస్, సీరం టోటల్ ప్రోటీన్, సీరం ఆల్బుమిన్ వంటి 10 బయోకెమిస్ట్రీ పరీక్షలు, థైరాయిడ్ పనితీరును అంచనా వేసే టీఎస్‌హెచ్ పరీక్షతో పాటు హీమోగ్లోబిన్, తెల్ల రక్తకణాల సంఖ్య, ప్లేట్‌లెట్ కౌంట్, ఎర్ర రక్తకణాల సంఖ్య తదితర 7 హీమటాలజీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదనంగా రక్తగ్రూప్, ఎత్తు, బరువు, బాడీ మాస్ ఇండెక్స్ , రక్తపోటు, వైకల్య నిర్ధారణ, శరీర ఉష్ణోగ్రత, గుండె స్పందన రేటు, శ్వాస రేటు, కంటి పరీక్ష, నోటి పరీక్ష, చర్మం మరియు గోళ్ల పరీక్షలు వంటి 12 స్పోక్ స్థాయి ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా మహిళల్లో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న ల్యాబ్ మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, మానవ వనరులు, రీ-ఏజెంట్లు మరియు ఇతర అవసరమైన సామగ్రిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను నిబంధనల ప్రకారం భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యుల ఆరోగ్య పరీక్షలు, నమూనాల సేకరణ, డేటా నమోదు, ఫాలోఅప్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు మేప్మా, మున్సిపల్ శాఖ మరియు డీఆర్‌డీఏ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పోచంపల్లి, షరాజీపేట్ మరియు బీబీనగర్ ను మాస్టర్ ట్రైనర్ కేంద్రాలుగా గుర్తించి, అక్కడ శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ల ద్వారా మిగిలిన ఆరోగ్య సిబ్బందికి శిక్షణ అందించి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య స్థితిపై సమగ్ర ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించడంతో పాటు, వ్యాధులను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, డీసీహెచ్‌ఎస్, ఆర్‌ఎంఓలు, వైద్యులు, టీ-హబ్ ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవలకు ఘన వీడ్కోలు పలికిన ఆర్ఐ అల్లం రవికుమార్



**క్రైమ్ మిర్రర్ పాలేరు:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న అల్లం రవికుమార్‌కు తోటి ఉద్యోగులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ, రవికుమార్ తన సేవా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరిపాలనలో నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేశారని కొనియాడారు. భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో సహచరులతో స్నేహపూర్వకంగా మెలిగి, బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించారని తెలిపారు. ఈ సందర్భంగా అల్లం రవికుమార్ మాట్లాడుతూ, తనకు సహకరించిన ఉన్నతాధికారులు, , ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక సేవలో కొనసాగుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ తను చేసిన సర్వీస్ చాలా గొప్పది ఎటువంటి రిమార్కు లేకుండా ప్రజలకు సేవలు అందించిన గొప్ప వ్యక్తులు తను అంటూ ప్రశంసలకు కురిపించారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య, సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, సిపిఐ మండల కార్యదర్శి మారిసెట్టి వెంకటేశ్వర్లు, పాలేరు ఎస్సీ సెల్ నాయకులు బచ్చలకూరి నాగరాజ్ , మరియు రెవెన్యూ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొని రవికుమార్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సీనియర్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ నాగేష్



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏంటోమాలజీ అధికారులు సూచించారు. ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ ప్రాంతంలో వారు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు సూచనలు చేశారు. పరిసరాల్లో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇళ్ల చుట్టుపక్కల ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మలేరియా, డెంగు వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడానికి దోమలు వృద్ధి చెందకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ నాగేష్ మరియు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పర్యటన

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్, ఎస్పీ ఘన స్వాగతం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(నాగర్ కర్నూల్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమావేశమయ్యారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరు, బూత్ స్థాయి అధికారుల పనితీరు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియల గురించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో తీసుకుంటున్న పరిపాలనా చర్యలను కూడా కలెక్టర్ వివరించారు.

# వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి

### -కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్, షేక్ ఏజాస్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వైద్యుడు నేటి యువ వైద్యులకు ఆదర్శమని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా, మక్బూల్ షేక్ ఏజాస్ లు కొనియాడారు. బుధవారం డాక్టర్స్ డే సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రశాంత్ నర్సింగ్ హోమ్ లో డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డిను కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు పూలబొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డిను మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు శాలువాలతో సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాట్లాడుతూ వైద్యం అంటే వ్యాపారం కాదు సేవ అని నిరూపించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వీరెడ్డి దామోదర్ అని పేర్కొన్నారు. కరోనా విపత్కార పరిస్థితిల్లో భయంతో చాలా ఆసుపత్రులు మూతపడిన రోజుల్లో డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం పీపీఈ కిట్ ధరించి ఎంతో ధైర్యంతో ప్రతిరోజు ప్రశాంత్ నర్సింగ్ హోంలోనే ఉండి వందలాది మంది కరోనా బాధితులకు వైద్యం అందించారని తెలిపారు. కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్, మందులు అందుబాటులో లేకపోయినా తన సొంత ఖర్చులతో తెప్పించి రోగుల ప్రాణాలు కాపాడడంలో డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి చూపిన తెగువ,త్యాగం మరువలేనిదని ఐదున్నర దశాబ్దాల వైద్య సేవా ప్రస్థానంలో కరోనా కాలం ఓ మైలురాయిగా నిలిచిపోతుందని డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వైద్యులు సమాజానికి గర్వకారణమని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ సలీం, హాజీ, జహంగీర్, ఖాజ, నాసర్ ఖాన్, సోఫీ, నిరంజన్ పాషా, జహీర్, అవేజ్, మహిళా నాయకురాలు రెహనాబేగం, తదితరులు పాల్గొన్నారు.





## ఈ నెల 3న రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2026 ఎంపికలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026కు సంబంధించి నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 3వ తేదీ (శుక్రవారం) ఉదయం 8.00 గంటలకు కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం. విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ ఒరిజినల్ బర్త్ సర్టిఫికెట్ తో పాటు అవసరమైన ఇతర పత్రాలతో ఉదయం 8.00 వరకు మైదానం కు చేరుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026 ఈ నెల జూలై 18న మెదక్ జిల్లాలో నిర్వహించబడతాయని, ఈ పోటీలకు అర్హులైన క్రీడాకారులను ఎంపిక చేసేందుకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అవకాశం పొందుతారని పేర్కొన్నారు. వయో విభాగాలు..... అండర్--14 : 18-07-2012 నుండి 17-07-2014 వరకు జన్మించిన వారు. అండర్--16 : 18-07-2010 నుండి 17-07-2012 వరకు. అండర్--18 : 18-07-2008 నుండి 17-07-2010 వరకు.అండర్--20 : 18-07-2006 నుండి 17-07-2008 వరకు.పురుషులు �' మహిళలు (సీనియర్): 17-07-2026 నాటికి 20 సంవత్సరాలు పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. కీడాకారులందరూ పూర్తి స్థాయిలో సిద్ధమై, అవసరమైన ఒరిజినల్ పత్రాలతో సకాలంలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎం. విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) కోరారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఎల్ఓలతో కలిసి ఏన్యూమరేషన్ ఫారాల పైన ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, నిర్లక్ష్యం లేదా ఒత్తిడికి తావివ్వకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని బీఎల్ఓలను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోలు కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నందున ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటర్లు కూడా బీఎల్‌వోలతో సహకరించి అవసరమైన వివరాలను సమయానికి అందించాలని లక్ష్మీ నరసింహా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ శైలజ, బిఎల్ఎ కంబాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయాలి

**జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్ కర్నూల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు ప్రతి చిన్నారికి విద్య హక్కు కల్పించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్--2026 సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీదేవి, కార్మిక, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ మాట్లాడుతూ... నేటి నుంచి జులై 31వ తేదీ వరకు నిర్వహించే 12వ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి, పాఠశాల వయస్సు గల ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా జడ్జి అధికారులకు సూచించారు. ఆర్థిక, కుటుంబ లేదా ఇతర కారణాల వల్ల పిల్లలు చదువుకు దూరమై పనుల్లో చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యకు దూరమైన ప్రతి చిన్నారిని గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు సంబంధిత శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని హోటళ్లు, టీ దుకాణాలు, గ్యారేజీలు, పరిశ్రమలు, నిర్మాణ పనులు, ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వారిని వెంటనే రక్షించాలని బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రక్షించిన బాలబాలికలను రిహాబిలిటేషన్ కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సెలింగ్, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి చిన్నారి సురక్షిత బాల్యం, నాణ్యమైన విద్యను పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని డి రమాకాంత్ అన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ... జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యాశాఖ, కార్మికశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. బడికి వెళ్లకుండా పనుల్లో ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, నెల రోజులపాటు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బాల కార్మికులు లేని వ్యవస్థగా మార్చేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.దజిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ మాట్లాడుతూ... బాలల హక్కుల పరిరక్షణ పోలీసు శాఖ ప్రధాన బాధ్యతల్లో ఒకటని తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు వంటి అంశాలపై కూడా ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి రక్షిస్తామని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి బాలల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు ,జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ లక్ష్యాలు, అమలు విధానం, బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న చర్యలను వివరించగా, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో న్యాయశాఖ అధికారులు, కార్మికశాఖ అధికారి, విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ ఇన్చార్జి అధికారిని దమయంతి, పోలీసు, రెవెన్యూ, వైద్యారోగ్య శాఖల అధికారులు, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీశైలం, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిబావం కలిగి ఉండాలి

**బీజేపీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బీజేపీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం పిలుపునిచ్చారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం వట్టిమీనేపల్లి గ్రామంలో ఊరడమ్మ,భూలక్ష్మమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం పాల్గొని ఊరడమ్మ,భూలక్ష్మమ్మ దేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భక్తి, విశ్వాసాలకు అత్యంత ఉన్నత స్థానం ఉందని, మనం దైవ సన్నిధికి వెళ్ళినప్పుడు, మన హోదా, అధికారం, సంపద అన్నీ శూన్యమైపోతాయని తెలిపారు.ఊరడమ్మ, భూలక్ష్మమ్మ విగ్రహాల ప్రతిష్టాపన జరగడం ఎంతో శుభపరిణామం. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల గ్రామాలల్లో శాంతిసౌఖ్యాలు వెల్లివిరుస్తాయి.నియోజకవర్గ ప్రజలందరిపై ఆ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను అని పేర్కొన్నారు.బీజేపీ పార్టీతోనే గ్రామంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని,వట్టిమీనేపల్లి గ్రామంలో కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుక్కమొల్ల మాణెమ్మరాంరెడ్డి, ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రకాంత్,రాష్ట్ర ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,వికారాబాద్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు గాలయ్య,మాజీ సర్పంచ్‌లు జైపాల్ రెడ్డి,రత్నం, నాయకులు భీంరెడ్డి, మహేందర్ రెడ్డి, కే.నర్సిములు, లక్ష్మణ్, సయ్యద్ గౌస్,బూత్ అధ్యక్షులు లక్ష్మణ్,వడ్ల శ్రీకాంత్ చారి, యువ మోర్చా నాయకులు శ్రీధర్ రెడ్డి, మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణపై బీఆర్ఎస్ దృష్టి..!!

ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ సమీక్ష

లోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచన

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సవరణలు పూర్తి చేయాలని విజ్ఞప్తి



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, మెట్‌పల్లి, చంద్రుపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల నాయకులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను సందర్శించిన నాయకులు, బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ఓటరు నమోదు, పేర్ల సవరణ, మార్పులు, తొలగింపులకు సంబంధించిన ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. అర్హత ఉన్న ఒక్క వ్యక్తి కూడా ఓటరు జాబితా నుంచి మినహాయించబడకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పులను సకాలంలో సరిచేసి, కొత్తగా అర్హత పొందిన యువత, మహిళలు, ఇతర అర్హుల పేర్లను జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కల్పిస్తూ సవరణ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఓటరు జాబితా ఎంత ఖచ్చితంగా ఉంటే ఎన్నికల ప్రక్రియ అంత పారదర్శకంగా, విశ్వసనీయంగా జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే అభ్యర్థనలు, ఫిర్యాదులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని, అందుకే ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మాజీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి కేదారి గీత, మాజీ మండల యూత్ అధ్యక్షుడు యండి అలీం ఖాన్, మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, సీనియర్ నాయకులు కలికోట దేవేందర్, తోట మనోజ్, శ్రీపతి అర్జున్, సుంకే మధు, కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఉన్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి, సవరణ కార్యక్రమం పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.

# ప్రయివేట్ ఫీ'జులుం' మాఫియా..!!

- ప్రైవేటు పాఠశాలలపై యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపణలు
- పుస్తకాల ధరలపై విద్యాశాఖ మౌనం ఎందుకు..?
- డీఈఓ స్పందనపై అనుమానాలు వ్యక్తం చేసిన యూఎస్ఎఫ్ఐ
- పాఠ్యపుస్తకాల విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలి : అక్కల బాపు యాదవ్






**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయం పేరుతో తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు మౌనం వీడకుండా చోద్యం చూస్తున్నారని విమర్శిస్తూ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పలు ప్రశ్నలు లేవనెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, తల్లిదండ్రులకు ప్రత్యామ్నాయ మార్గం లేకుండా అదే పాఠశాలల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక పాఠశాలకు సంబంధించిన పుస్తకాలు అదే పాఠశాలలో మాత్రమే విక్రయించడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. అదే పుస్తకాలు బుక్‌స్టాళ్లు లేదా ఇతర దుకాణాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల తల్లిదండ్రులు అడిగినంత ధర చెల్లించక తప్పడం లేదని అన్నారు. విద్యా ఖర్చులతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై పాఠ్యపుస్తకాల పేరుతో మరింత ఆర్థిక భారం మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాల ధరలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం వల్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై కూడా అక్కల బాపు యాదవ్ ప్రశ్నలు సంధించారు. అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని వ్యాఖ్యానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)పై కూడా ముడుపుల ఆరోపణలు వినిపిస్తున్నాయని, అధికారుల స్పందన లేకపోవడం వల్లే ఈ అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. పాఠ్య పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పాఠ్యపుస్తకాలను బహిరంగ మార్కెట్‌లోనూ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో తల్లిదండ్రులకు పోటీ ధరల్లో పుస్తకాలు లభించి ఆర్థిక భారం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అక్కల బాపు యాదవ్ హెచ్చరించినట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.




## యువత స్వయం ఉపాధితో రాణించాలి

మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని యువత రాణించాలని కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ సూచించారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం పరిధిలోని కడ్తాల్ టోల్ గేట్ సమీపంలోని హైదరాబాద్- శ్రీశైలంప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రుటివ, ఫ్రెష్, ప్యూర్, హెల్త్ ను దశరథ్ నాయక్, ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు పృథ్వీరాజ్ చౌహాన్ వినోద్ కుమార్ లు దశరథ నాయక్ ను మర్యాదపూర్వకంగా పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా దశరత్ నాయక్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశు భ్రత ,నాణ్యత పట్ల జాగ్రత్త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, గోపి నాయక్ మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుద్య నాయక్ మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ ఉపసర్పంచ్ హిరాసింగ్ నాయక్ గోపాల్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్ రాజారామ్ నాయకులు శీను రాందాస్ కిషన్ ప్రవీణ్ భాస్కర్ రాజా బాబా తులసిరాం బాబూలాల్ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలి

వీబీజీ రామ్ జీ చట్టం వెంటనే రద్దు చేయాలి:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవన్న




**వనపర్తి జూలై01 క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేసేందుకు ఉద్దేశించిన కొత్త చట్టం వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ కూలీల ఉపాధిని దెబ్బతీస్తుందని, ఈ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవన్న డిమాండ్ చేశారు.పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో ధర్నా నిర్వహించారు.కేంద్రం వాటాను తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం సరికాదని జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. దేవన్న అన్నారు.ఉపాధి హామీ చట్టం వల్ల పని లేని రోజుల్లో ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, అటువంటి చట్టాన్ని మోదీ ప్రభుత్వం తొలగించి పేదల నోటి కాడ బువ్వను లాగేస్తుందన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, ఉపాధి హామీ కూలీలకు రూ.600 వేతనం, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఏడాది మొత్తం పనులు కల్పించాలని కోరారు.కార్యక్రమంలో శివారెడ్డి,బాలరాములు,రాము,చిన్న గోకారి,బీసన్న పాల్గొన్నారు.



## విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల డిమాండ్

**భువనగిరి, జూలై 01(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడుతూ గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ తమ కుటుంబాల పోషణకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తీసుకువచ్చిన విబిజి రామ్ జీ చట్టాన్ని అమలు చేయకుండా పాత చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నుండి అమలు చేస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు, పేదలు, అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నా ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. నాడు దేశవ్యాప్తంగా అనేక సంఘాల పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలు వారి కుటుంబాల పోషణకు ఉపాధి కల్పించిందని తెలిపారు. కరోనా కష్టకాలంలో ఈ చట్టం గ్రామీణ పేదలను ఆదుకున్న పరిస్థితి మనందరికీ తెలిసినదే పని అన్నారు. 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త జీవోలు తెస్తూ ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ కూలీలకు సరైన పని కల్పించ కుండ, డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నదని తెలిపారు. 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేశారని, వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజులు పని బందు చేయాలని కొత్త చట్టంలో కొత్త రూల్స్ తెచ్చారు, కనీస వేతనాల గురించి కొత్త చట్టంలో పేర్కొనగా పోగా ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ప్రతి కార్మికుడి, కార్మికురాలు ఫోటో తీసి ఆన్లైన్ లో అప్లోడ్ అయితేనే వేతనాలు చెల్లిస్తామని నిర్ణయం చేశారని గతంలో కూలీలకు పనిని గ్రామపంచాయతీలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసే అవకాశం ఉంటే నూతన చట్టంలో దీనిని కూడా రద్దు చేశారని కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికీ ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తామని కూడా నూతన చట్టంలో తెలిపారని ఈ నూతన చట్టం అమలు అయితే ఉపాధి హామీలో కీలకంగా పనిచేస్తున్న మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మిగతా సిబ్బంది ఉద్యోగాలు పోయే ప్రమాదం ఏర్పడినదని కూలీలు కూడా పని కోల్పోయే పరిస్థితి ఏర్పడి మళ్ళీ వలస బాట పట్టే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జియంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానివి పేద పాఠశాలలు కాదు... ఉత్తమ విద్యాసంస్థలు

### జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. ప్రమీల



**సంస్థాన్ నారాయణపురం, జూలై 01(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వానివి పేద పాఠశాలలు కావని ఉత్తమ విద్యాసంస్థలని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. ప్రమీల తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక, జనగాం జడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన సమావేశాల్లో ఆమె ప్రసంగించారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు సమకూర్చిన "స్టూడెంట్స్ కిట్" లను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి తో కలిసి విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల మాట్లాడుతూ, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివానని, తాను ఈ స్థానంలో ఉండడానికి అప్పట్లో తనకు పాఠాలు బోధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుల గొప్పతనం అని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యార్హతలు అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యంపై గురి పెట్టి పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ నవోదయ విద్యాలయంలో చదివిన తుపాకుల రవి, అతని మిత్రులు కలిసి రిలయబుల్ ట్రస్టును స్థాపించి వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయం అందిస్తున్నందుకు ఆయనను అభినందించారు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

### ప్రభుత్వ పాఠశాల వృక్షం లాంటిది: డీఈవో బిక్షపతి

ప్రభుత్వ పాఠశాల వృక్షం లాంటిదని ఎంతోమందికి ఆవాసం కల్పిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. ప్రైవేటుపై మోజుతో పిల్లలను అటువైపు పంపితే ప్రభుత్వ పాఠశాలలు మూతబడతాయని నిరుద్యోగులకు ఉపాధి లభించదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు మూతబడిన పాఠశాలలను తెరిపించామన్నారు సెప్టెంబర్ నుంచి అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్టు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికా ప్రకారం కృషి చేయనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల కు చెందిన 1139 మంది విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్, పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ ఉచితంగా అందజేసిన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవిని అభినందించి సన్మానించారు.

### సేవ కోసమే రిలయబుల్ ట్రస్ట్ : తుపాకుల రవి మేనేజింగ్ ట్రస్టీ

ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ నవోదయ విద్యాలయంలో చదువుకున్న తాను తన మిత్రులను కలిసి రిలయబుల్ ట్రస్టును స్థాపించామని, ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అనాథ బాలలకు సేవలందిస్తున్నామని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. కరోనా సమయంలో వేల మందికి ఆహార పొట్లాలు, ఔషధాలు పంపిణీ చేశామని, కండర క్షీణత బాధితులకు కుష్టు రోగులకు వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మరొకరికి సేవ చేసేంత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, కే. ఉదయ అధ్యక్షత వహించారు. ఎంఈఓ జి శ్రీనివాస్, సర్పంచులు గజం అనిత, లోడే రఘు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ప్రధానోపాధ్యాయులు రఘుమారెడ్డి, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్య ప్రాముఖ్యతను తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## ఎస్సీలో చేర్చుతోనే రజకుల సమగ్ర అభివృద్ధి సాధ్యం: కేతూరి శివన్న

### నిరుద్యోగ యువతకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలి: గోపి రజక

**మహబూబ్‌నగర్, జూలై 01(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ డీఎస్సీ, పోలీసు రిక్రూట్‌మెంట్‌తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు ఆశించిన స్థాయిలో చేపట్టకపోవడంతో చదువుకున్న యువత ఉపాధి కోసం ముంబై వంటి మహానగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మరియు పట్టణ అధ్యక్షులు ఎస్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా నాయకుల సమావేశంలో గోపి రజక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో రజకుల సమగ్ర అభివృద్ధికి వారిని ఎస్సీ జాబితాలో చేర్చడమే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్సీ హోదా పోరాటానికి రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో, బహిరంగ సభల్లో, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హామీలు ఇస్తున్నప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అంశాన్ని విస్మరించడం బాధాకరమని విమర్శించారు. పట్టణ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంలో రజక కమ్యూనిటీ భవనం లేకపోవడంతో సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే ఆధునిక సాంకేతిక సదుపాయాలతో కూడిన మాడ్రన్ ధోబీ ఘాట్ ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ, జిల్లా అధ్యక్షులు బుద్ధారం శివకుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. రాజు, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



**భువనగిరి, జూలై 01(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడుతూ గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ తమ కుటుంబాల పోషణకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తీసుకువచ్చిన విబిజి రామ్ జీ చట్టాన్ని అమలు చేయకుండా పాత చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నుండి అమలు చేస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు, పేదలు, అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నా ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. నాడు దేశవ్యాప్తంగా అనేక సంఘాల పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలు వారి కుటుంబాల పోషణకు ఉపాధి కల్పించిందని తెలిపారు. కరోనా కష్టకాలంలో ఈ చట్టం గ్రామీణ పేదలను ఆదుకున్న పరిస్థితి మనందరికీ తెలిసినదే పని అన్నారు. 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త జీవోలు తెస్తూ ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ కూలీలకు సరైన పని కల్పించ కుండ, డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నదని తెలిపారు. గ్రామీణ కార్మికులకు హక్కుగా ఉన్న చట్టాన్ని ఎత్తివేయడానికి, నాడు దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి గ్రామ స్వరాజ్యాలు ఏర్పడాలని, గ్రామీణ పేదలు అభివృద్ధి చెందాలని తన జీవితాంతం కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీని అవమాన పరుస్తూ వారి పేరుతో ఉన్న చట్టాన్ని రద్దుచేసి విబి-జి రామ్ జీ చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నామని ప్రచారం చేస్తున్నారు కానీ పనులకు తగ్గ నిధులు కేటాయింపులు లేకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుండి తప్పుకున్నదని అన్నారు. గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తే ఇప్పుడు నూతన చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేశారని, వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో కొత్త రూల్స్ తెచ్చారు, కనీస వేతనాల గురించి కొత్త చట్టంలో పేర్కొనగా పోగా ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ప్రతి కార్మికుడి, కార్మికురాలు ఫోటో తీసి ఆన్లైన్ లో అప్లోడ్ అయితేనే వేతనాలు చెల్లిస్తామని నిర్ణయం చేశారని గతంలో కూలీలకు పనిని గ్రామపంచాయితీలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసే అవకాశం ఉంటే నూతన చట్టంలో దీనిని కూడా రద్దు చేశారని కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికీ ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తామని కూడా నూతన చట్టంలో తెలిపారని ఈ నూతన చట్టం అమలు అయితే ఉపాధి హామీలో కీలకంగా పనిచేస్తున్న మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మిగతా సిబ్బంది ఉద్యోగాలు పోయే ప్రమాదం ఏర్పడినదని కూలీలు కూడా పని కోల్పోయే పరిస్థితి ఏర్పడి మళ్ళీ వలస బాట పట్టే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పని లేకుండా చేస్తున్న నూతన విబి-జి రామ్ జీ చట్టాన్ని అమలు చేయకుండా గత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జియంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి....

**సీనియర్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ నాగేష్....**

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంటోమాలజీ అధికారులు సూచించారు. ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ ప్రాంతంలో వారు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు సూచనలు చేశారు. పరిసరాల్లో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇళ్ల చుట్టుపక్కల ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మలేరియా, డెంగు వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడానికి దోమలు వృద్ధి చెందకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ నాగేష్ మరియు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి - ఎమ్మార్పీఎస్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 01(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నారాయణపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పంది రాకేష్ మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఆలస్యం చేయకుండా త్వరగా మంజూరు చేయాలని, లబ్ధిదారుల ఎంపిక కూడా ఎలాంటి రాజకీయ ప్రమేయాలకు తావు లేకుండా పారదర్శకంగా జరగాలని, అర్హులైన దళిత, పేద వర్గాలకు ఇండ్ల కేటాయింపు చేయాలని ఆయన అన్నారు. రాజకీయ ప్రమేయం వలన నిజమైన అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మండల అధికారి ఆధ్వర్యంలో జరగాలని ఆయన అన్నారు. అదేవిధంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని చివరి బిల్లుల కోసం లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది అని ఆయన అన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వలిగొండ యాదయ్య, కట్టెల లింగస్వామి, మండల నాయకులు కట్టెల ప్రకాష్, గుండెపంగ మనోహర్, కట్టెల ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి బూత్ లెవల్ అధికారులను (బీఎల్వోలు) కోరారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఎల్ఓలతో కలిసి ఏన్యూమరేషన్ ఫారాల పైన ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, నిర్లక్ష్యం లేదా ఒత్తిడికి తావివ్వకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని బీఎల్ఓలను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్వోలు కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నందున ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటర్లు కూడా బీఎల్వోలతో సహకరించి అవసరమైన వివరాలను సమయానికి అందించాలని లక్ష్మీ నరసింహా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ శైలజ, బిఎల్ఎ కంబాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వైద్యుడు నేటి యువ వైద్యులకు ఆదర్శమని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా, మక్బూల్ షేక్ ఏజాస్ లు కొనియాడారు. బుధవారం డాక్టర్స్ డే సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రశాంత్ నర్సింగ్ హోమ్ లో డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డిను కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు పూలబొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డిను మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు శాలువాలతో సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాట్లాడుతూ వైద్యం అంటే వ్యాపారం కాదు సేవ అని నిరూపించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వీరెడ్డి దామోదర్ అని పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో భయంతో చాలా ఆసుపత్రులు మూతపడిన రోజుల్లో డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం పీపీఈ కిట్ ధరించి ఎంతో ధైర్యంతో ప్రతిరోజు ప్రశాంత్ నర్సింగ్ హోంలోనే ఉండి వందలాది మంది కరోనా బాధితులకు వైద్యం అందించారని తెలిపారు. కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్, మందులు అందుబాటులో లేకపోయినా తన సొంత ఖర్చులతో తెప్పించి రోగుల ప్రాణాలు కాపాడడంలో డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి చూపిన తెగువ,త్యాగం మరువలేనిదని ఐదున్నర దశాబ్దాల వైద్య సేవా ప్రస్థానంలో కరోనా కాలం ఓ మైలురాయిగా నిలిచిపోతుందని డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వైద్యులు సమాజానికి గర్వకారణమని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ సలీం, హాజీ, జహంగీర్, ఖాజా, నాసర్ ఖాన్, సోఫీ, నిరంజన్ పాషా, జహీర్, అవేజ్, మహిళా నాయకురాలు రెహానాబేగం, తదితరులు పాల్గొన్నారు.